క్లుప్తంగా

జిల్లాస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



కొత్తకోట రూరల్: వనపర్తి జిల్లా స్థాయిలో ఈనెల 8న నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో అమడబాలకు జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు అండర్–17 బాలుర విభాగంలో శివకుమార్, బాలికల విభాగంలో శైలజ, భార్గవి, ఇందు ద్వితీయ స్థానం సాధించినట్లు పీఈటీ రామ్మోహన్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చడమే కాకుండా ఉమ్మడి జిల్లా స్థాయి (జోనల్ టోర్నమెంట్)కి ఎంపికయ్యారని, వారు ఈనెల 12న రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు పాల్గొంటారని హెచ్ఎం జమీల్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయ బృందం శ్రీనివాసులు, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, రాధిక, ధనుంజయ్‌గౌడ్, భారతమ్మ, కవిత, సర్పంచ్ బుచ్చన్న అభినందించారు.

చాకల్‌పల్లిలో పశువైద్య శిబిరం



గోపాల్‌పేట: మండలంలోని చాకల్‌పల్లిలో బుధవారం పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశువులకు గర్భంకోశ వ్యాధుల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 55 దూడలకు నట్టల నివారణ మందులు, 32 పశువులకు సాధారణ చికిత్స, పది కొండు పశువులకు చూడి పరీక్షలు, 41 గర్భకోశ వ్యాధి చికిత్స, నాలుగు పశువులకు కృత్రిమ గర్భాధారణ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి, పాన్‌గల్ మండల పశువైద్యాధికారి శ్యాం, నాయకులు నరహరి, అరవింద్‌రెడ్డి, శేషిరెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల కలకలం



చిన్నంబావి: మండలంలోని పలు గ్రామాల్లో వెలసిన వాల్‌పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. రెండు సార్లు మంత్రి పదవి అనుభవించిన జూపల్లి కొల్లాపూర్‌ను కొల్లగొట్టిండు.. బీరాలు పలికిన బీరం కొల్లాపూర్ జనాన్ని మోసం చేసిండు అని వాటిలో రాసి ఉంది. ఈ వాల్‌పోస్టర్లు ఎవరు అంటించారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి



కందనూలు: జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో ఈనెల 15 నుంచి 9 రోజుల పాటు నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యాంసుందర్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కన్యకపరమేశ్వరి దేవాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కార్యక్రమ వివరాల పుస్తకాన్ని, పట్టు వస్త్రాలు, పూజా కార్యక్రమాల సామగ్రిని ప్రారంభించి పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వాస ఈశ్వరయ్య, ఆకుతోట మధుమోహన్, బిల్లా కంటి రవికుమార్, హరిబాబు, ఆకారపు విశ్వనాథం, కోట్ర బలరాముడు, ఎలిమే ఈశ్వరయ్య, మిడిదొడ్డి చంద్రశేఖర్, చిగుళ్లపల్లి రమణ, బాదం నరేందర్, భరత్, హకీమ్ కిషోర్, బాదం పరమేశ్వర్, కంచర్ల శ్యాంసుందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో వాగ్వాదం

దేవరకద్ర: ఎన్నికల కోడ్ కారణంగా దేవరకద్ర మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించకుండానే సభను ముగించారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన మండలసభ గడువు పూర్తి కానుండడంతో సభ్యుల సంతకాలు తీసుకుని ప్రారంభించారు. అయితే పేరూర్ సర్పంచ్ చామన్ సభలో వాగ్వివాదానికి దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీకి సంబంధించిన సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఇతర గ్రామాల సర్పంచ్‌లకు జరిగిన అవమానాలపై నిలదీశారు. దీంతో అధికార పార్టీకి చెందిన సభ్యులు, సర్పంచ్‌లు వాగ్వివాదానికి దిగారు. ఎంపీడీఓ శ్రీనివాసులు వారికి నచ్చజెప్పి శాంతింప జేశారు. సమావేశంలో ఎంపీపీ రమాదేవి, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఏఓ రాజేందర్ అగర్వాల్, ఇతర అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

పాన్‌గల్: ఎన్నికల ప్రవర్తన నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాంబాయి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపూర్, గోప్లాపూర్, అన్నారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన విద్యుత్, దివ్యాంగులకు అనుకూలంగా ఉండేలా ర్యాంపులు తదితర వసతుల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికలు పూర్తియ్యే వరకు నియమావళి అమల్లో ఉంటుందని తెలిపారు. అనుమతి లేకుండా పార్టీ కార్యకలాపాలు, సామాజిక మాధ్యమాల్లో కించపర్చే విధంగా పోస్టులు పెట్టరాదని ఆదేశించారు.

ఫ్లెక్సీలు, గోడలపై రాతలు తొలగింపు

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నిమమావళి అమలులోకి రావడంతో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, గోడలపై రాసిన వాల్ పెయింటింగ్‌లను తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్‌లను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా తొలిగిస్తున్నారు.

అమరచింత: అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పట్టణంలోని రాజకీయ నాయకుల ప్రచార రాతలను తొలగించే పనులను విస్తృతంగా చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజ తెలిపారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు, పార్టీ జెండా కట్టల వద్ద గుర్తులకు ముసుగులు కప్పి ఉంచారు. కమిషనర్ నేతృత్వంలో ప్రధాన రహదారులతో పాటు వార్డుల్లో తిరుగుతూ ఇళ్ల గోడలపై రాసిన పార్టీల నినాదాలకు రంగులు వేస్తున్నారు. ఈమేరకు కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాలతో పట్టణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో వాల్ పెయింటింగ్ తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

వీపనగండ్ల: గ్రామాల్లో మృతి చెందిన ఓటర్ల జాబితాను సిద్ధం చేసి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తహసీల్దార్ వరలక్ష్మి బీఎల్ఓలను ఆదేశించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి బీఎల్ఓల సమావేశాన్ని నిర్వహించి, వారికి తగిన సూచనలు చేశారు. వలస ఓటర్లు, డబుల్ ఓటర్‌గా నమోదైన వారిని గుర్తించాలని, ఓటరు జాబితాకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఓటర్ లేదా వారి కుటుంబ సభ్యులకు పూర్తి స్థాయిలో తెలియపర్చాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ఐ కురుమూర్తి, బీఎల్ఓలు సుగుణాబాయి, చంద్రకళ, శాంతమ్మ, కమల, సువర్ణ, ఎల్లమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో..



గోప్లాపూర్‌లో..



వీపనగండ్లలో..

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



శాగాపూర్‌లో బాధిత కుటుంబానికి బియ్యం, నూనె అందజేస్తున్న సర్పంచ్ మౌనికయాదవ్



పర్వతాపురంలో..

పాన్‌గల్: మండలంలోని శాగాపూర్‌లో రెండు పేద కుటుంబాలకు సర్పంచ్ బియ్యం, వంట నూనెలను బుధవారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. గ్రామానికి చెందిన పుట్టపాగ కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ మౌనికయాదవ్ పరామర్శించి 50 కేజీల బియ్యం, 5 లీటర్ల వంట నూనె డబ్బాను, ఇదే గ్రామానికి చెందిన కుర్మయ్య కూతురు పుష్పాలంకరణకు తమ వంతు సాయంగా 50 కేజీల బియ్యం, 5 లీటర్ల వంట నూనె డబ్బాను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలిత, తిరుపతియాదవ్, డా.తిరుపతయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని పర్వతాపురంలో ఇటీవల కొంరెడ్డిపల్లి చిన్నయ్య, చాకలి చంద్రమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున మొత్తం రూ.10 వేలు పంపారు. ఆర్థికసాయాన్ని బుధవారం సర్పంచు నిర్మల ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో సుదర్శన్ చారి, శివారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, సత్యానారాయణ, కృష్ణయ్య, సాకలి బాలయ్య, వెంకట్రాములు, గొల్ల వెంకట్‌రాములు, స్వామిగౌడు, కదిరె రాములు, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భర్తపై కేసు నమోదు

పెబ్బేరు రూరల్: భార్యను వేధించిన భర్తపై కేసు నమోదైన ఘటన బుధవారం వనపర్తి మండలంలో జరిగింది. వనపర్తి రూరల్ ఎస్ఐ నాగన్న వివరాల మేరకు.. మండలంలోని నాగవరం గ్రామానికి చెందిన పసుపుల జయంతికి అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణతో 11 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి కొడుకు ఉన్నాడు. భర్త లక్ష్మీనారాయణ ఆరేళ్లుగా మద్యం బానిసై భార్యను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఆగస్టు 28న తాగి వచ్చి భార్యతో పాటు కొడుకును ఇంటి నుంచి గెంటేశాడు. అప్పటి నుంచి బాధితురాలు పక్కనే అద్దె ఇంట్లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా.. భర్త వేధింపులు తగ్గకపోవడంతో జయంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

మందకృష్ణ మాదిగకు సన్మానం

చిన్నంబావి: శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మాదిగల విశ్వరూప పాదయాత్ర చేస్తున్న మందకృష్ణ మాదిగను పెబ్బేరు మండలం రంగాపూర్ వద్ద ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్, చిన్నంబావి సర్పంచ్ రంజిత్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న మందకృష్ణను కలవడం సంతోషంగా ఉందని, ఆయన కృషి వల్ల ఖచ్చితంగా ఎస్సీ రిజర్వేషన్‌ను పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాదయాత్రలో పాల్గొన్న మహిళలకు సర్పంచ్ టోపీలను వితరణ చేశారు. ఉద్యమానికి సహకారం అందిస్తున్న సర్పంచ్‌ను మందకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ నాయకులు

మదనాపుం: ఎస్సీల్లో ఏ, బీ, సీ, డీ గా వర్గీకరణ చేయాలంటూ అక్టోబర్ 7న జోగులాంబ జిల్లా అలంపూర్‌లో ప్రారంభమైన మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర బుధవారం పెబ్బేరు పట్టణానికి చేరుకుంది. పాదయాత్రకు సంఘీభావంగా మదనాపురం మండల కన్వీనర్ మంద జగదీష్ మందకృష్ణ మాదిగకు పూలమాల శాలువాతో సన్మానించారు.

ఎన్నికల కోడ్ పేరుతో ఇబ్బందులకు గురిచేయొద్దు

పాన్‌గల్: ఎన్నికల కోడ్ సాకుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బాలస్వామి కోరారు. బుధవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఏఏ అంశాలు ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తాయో జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. కోడ్ పేరు చెప్పి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు అటంకం లేకుండా చూడాలని కోరారు. గృహలక్ష్మి పథకంలో బీఆర్ఎస్ నేతలకు, వారు సూచించిన వారికే ఇళ్లు మంజూరయ్యాయని ఆరోపించారు. దీంతో అర్హులకు తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు. మంజూరైన గృహలక్ష్మి పథకంపై క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి అనర్హులను తొలగించాలన్నారు. దీంతో పాటు సాగునీటి కాల్వల ద్వారా చివరి ఆయకట్టు గ్రామాల రైతులకు సాగునీరు అందక ఆందోళన చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ పేదల పక్షాన ఉంటూ పోరాడుతుందన్నారు. సమావేశంలో సహదేవుడు, కట్టెల బాలస్వామి, కాకం రాముడు, పరంధాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు

'ఉపాధి' కూలీల సమస్యలు పరిష్కరించాలి

అమరచింత: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న కార్మికులకు ఏడాది పొడవున 200 రోజుల పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ డిమాండ్ చేశారు. మండలంలోని కొంకన్‌వానిపల్లిలో బుధవారం ఉపాధి సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. 2023–2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీకి కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అసహనం వ్యక్తం చేశారు. గతేడాదితో పోలిస్తే 30 శాతం బడ్జెట్ తక్కువ కేటాయించారని విమర్శించారు. 18 రాష్ట్రాలకు మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.6,366 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో మోహన్, రాజు, మొగిలన్న, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శికి వినతిని అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

బహిరంగ సభ విజయవంతం చేయాలి

కొల్లాపూర్ : పట్టణంలో ఈ నెల 22న నిర్వహించే యూత్ కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మోహన్ కోరారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎం ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొడిదెల రాము, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి బాలకృష్ణ, కాటం మౌలాలి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓ బద్రీనాథ్ కుటుంబానికి పరామర్శ

చిన్నంబావి: ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రంలో నడిరోడ్డుపై హత్యకు గురైన ఎంపీఓ బద్రీనాథ్ కుటుంబాన్ని వారి స్వగ్రామం రాజంపేటలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ, వైస్ ఎంపీపీ పుష్పలత పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులు, తోబుట్టువులే హత్యకు కారణం కావడం బాధాకరమన్నారు. హత్యకు కారణం అయిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులను కోరారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిన్నారెడ్డి పాల్గొన్నారు.



బద్రీనాథ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ వెంకట్రమణమ్మ



పూర్వ విద్యార్థికి సన్మానం

కొల్లాపూర్ (పెంట్లవెల్లి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 2014–15 ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన ఎంగంపల్లి తండాకు చెందిన లోకేష్‌నాయక్ కానిస్టేబుల్ ఫలితాలలో 129 మార్కులతో ప్రతిభ కనబర్చి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. ఈమేరకు బుధవారం పాఠశాలలో గురువులు అర్జున్‌గౌడ్, నర్సింహ పూర్వ విద్యార్థి లోకేష్‌నాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సాయి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా గిడ్డంగి నిర్మాణ పనులు

అమరచింత: మండలంలోని ధర్మాపురం శివారులో రూ.10 కోట్లతో నిర్మిస్తున్న పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గిడ్డంగుల శాఖ రాష్ట్ర చైర్మన్‌గా దివంగత సాయిచంద్ కొనసాగుతున్న సమయంలో తన సొంత మండలంలో మార్కెట్ గోదాం నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తూ పనులను ప్రారంభించారు. సాయిచంద్ అకాల మరణం అనంతరం గిడ్డంగుల శాఖ రాష్ట్ర చైర్‌పర్సన్‌గా బాధ్యతలు తీసుకున్న రజనీసాయిచంద్ గిడ్డంగి నిర్మాణ పనుల్లో వేగం పెరిగేలా చర్యలు తీసుకున్నారు. నాలుగు నెలల్లో పూర్తి స్థాయిలో గిడ్డంగి పనులు చేపట్టలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సైతం గిడ్డంగి నిర్మాణ పనుల్లో చొరవ చూపడంతో వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయి. మరో 40 రోజుల్లో గిడ్డంగి పనులు పూర్తి చేయనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడిస్తున్నారు. పనులు పూర్తయితే ఇక్కడి రైతులతో పాటు ప్రభుత్వం ధాన్యం భద్రపర్చుకునే అవకాశం ఉంది.



బీజేపీ బలోపేతానికి కృషిచేస్తాం

వనపర్తి టౌన్: బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మధు, రఘుయాదవ్ ఎన్నికైనట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తెలిపారు. ఈ మేరకు బచ్చు రాము ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలను జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు దక్కుతుందన్నారు. పార్టీ ఏదో హోదా ఇస్తుందని కాకుండా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మధు, రఘుయాదవ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గంలో గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని, పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, బుడ్డన్న, రాయన్న సాగర్ ఉన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న రాజవర్ధన్‌రెడ్డి

బాలికల సంరక్షణ అందరి బాధ్యత



గోపాల్‌పేటలో..



సంగినేనిపల్లిలో మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మమ్మ

వీపనగండ్ల: బాలికలను సంరక్షించి వారిని ఆరోగ్యవంతంగా పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ లక్ష్మమ్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగినేనిపల్లి, తూముకుంట గ్రామాల్లో బేటీ బచావో బేటీ పడావో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలు ఆరోగ్యంగా పెరగాలంటే అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పకుండ పాటించాలని ఆమె అన్నారు. విద్యలో బాలికలు రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని ఆమె అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్‌వాడీ టీచర్ కృష్ణమ్మ, లక్ష్మి, పారిజాత, మాధవి, బలుస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలికలను చదవనిద్దాం.. ఎదగనిద్దాం

గోపాల్‌పేట: బాలికలను చదవనిచ్చి, వారు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ చేయి కలిపి వారికి అండగా నిలవాలని లలితా పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాములమ్మ విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికలు అంటేనే చిన్నచూపు చూసే విధంగా కాకుండా వారికి అన్ని విధాల అవకాశాలు కల్పించి ఎదిగేందుకు సహకరించాలని కోరారు.

కొల్లాపూర్(పెంట్లవెల్లి): మండల కేంద్రమైన పెంట్లవెల్లిలో జెడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బలరాంకృష్ణారావు మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికడదామని కోరారు.

రెవెన్యూ, నియోజకవర్గ సాధనకు పోరాటం



అభివాదం చేస్తున్న నాయకులు

అమరచింత: అమరచింతను రెవెన్యూ డివిజన్‌తో పాటు నియోజకవర్గ కేంద్రంగా చేయాలంటూ అఖిలపక్ష పార్టీలతో కలిసి ఉద్యమాలను నిర్వహించి సాధించుకుందామని రెవెన్యూ డివిజన్ సాధన సమితి పేర్కొంది. బుధవారం పట్టణంలోని సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంల్ ప్రజాపంథా, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి బీసీ కమ్యూనిటీ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమరచింతకు పూర్వ వైభవం తీసుకొచ్చే వరకు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తుంటామన్నారు. ఏడు వందల ఏళ్ల చరిత్ర కలిగిన తెలంగాణలోనే అతి పురాతనమైన చారిత్రక నేపథ్యం కలిగిన అమరచింత కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకుల కారణంగా నిరాధారణకు గురైందని వాపోయారు. నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన కోర్టు, ఆర్అండ్‌బీ కార్యాలయం, రిజిస్టర్ ఆఫీస్, మార్కెట్ యార్డ్, కరెంట్ ఆఫీస్, సర్కిల్ కార్యాలయంతో పాటు ఫైర్ ఆఫీస్, డిగ్రీ కళాశాలను వెంటనే అమరచింతలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు విజయరాములు, జీఎస్.గోపి, నరాల నారాయణ, భాస్కర్, తౌఫిక్, బాలరాజ్, పోసిరిగారి విష్ణు, ప్రభుదాస్, బాలస్వామి, కుతుబ్, రాజన్న, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే హామీల అమలు

కొత్తకోట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నాటి ఆర్థిక పరిస్థితి ఏంటని, తొమ్మిదేళ్ల పాలనలో అక్రమార్జనే లక్ష్యంగా ఇష్టానుసారంగా భూములను కొనుగోలు చేశారని, అంతే కాకుండా హైదరాబాద్‌లో భారీ భవంతిని నిర్మించుకున్నారని ఆరోపించారు. నియోజవర్గంలో నల్లమట్టి, ఇసుక, ప్రతి పనిలో కమీషన్లు తీసుకోవడంపైనే దృష్టి పెట్టి నియోజవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. కేసీఆర్ పథకాలంటూ ప్రజలను మోసం చేస్తూ తన వెంట ఉన్న నాయకులను సైతం కోటీశ్వర్లుగా చేసిన ఘనత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే దక్కిందన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు, బీసీబంధు, ముస్లిం బంధు అంటూ ప్రగల్భాలు పలికిన కేసీఆర్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, శ్రీనివాస్, అంజాద్‌అలీ, మహేష్, నరోత్తంరెడ్డి, శేఖర్‌రెడ్డి, కురుమూర్తి, శివరాములు, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

చిన్నచింతకుంట: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. వేణుగోపాల్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్